ప్రజాపక్షం
PRAJAPAKSHAM
స్తంభాద్రి భద్రాద్రి
ఆదివారం | 07 | ఏప్రిల్ | 2024
పేజీలు 8

## గంజాయి సరఫరా ఆర్థిక మూలాలపై ఉక్కుపాదం

మల్టీజోన్ ఐజిపి ఏవీ రంగనాథ్



2లో

# భద్రాద్రి వద్ద రెండో వంతెన సిద్ధం

- శ్రీరామ నవమి నాటికి అందుబాటులోకి..



**ప్రజాపక్షం/భద్రాచలం :** గోదావరి నదిపై నిర్మిస్తున్న రెండో బ్రిడ్జీ ప్రారంభానికి సిద్ధమవుతోంది. పదేళ్లపాటు సాగిన పనులు ఎట్టకేలకు దాదాపు పూర్తి కావచ్చాయి. ఈ నెలలో జరిగే శ్రీరామనవమి నాటికి వంతెను అందుబాటులోనికి రానుంది. ఇందుకు సంబంధించి పెండింగ్ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఇప్పటికే గోదావరి రెండో

మిగతా 2లో..

- శరవేగంగా సాగుతున్న పనులు
- పదేళ్లపాటు సాగిన నిర్మాణం
- మొత్తం ఖర్చు రూ.75 కోట్లు

# లౌకిక ప్రజాస్వామ్య శక్తులను గెలిపిద్దాం

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్పాషా




**ప్రజాపక్షం/ మణుగూరు :** దేశంలో మతోన్మాద బిజెపిని ఓడించి లౌకిక వాద పార్టీలను గెలిపించుకుందామని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్పాషా ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం మణుగూరు సిపిఐ కార్యాలయంలో సరెడ్డి పుల్లారెడ్డి అధ్యక్షతన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎస్కె సాబీర్పాషా మాట్లాడుతూ రెండవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత బిజెపి దళితులపై, బహుజనులపై దాడులు చేయిస్తుందని ప్రశ్నించే వారిని అణగదొక్కుతున్నారన్నారు. రక రకాల చట్టాలతో ప్రజలను నిర్బంధంలోకి నెట్టివేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ సంస్థలను రాజకీయ కక్ష సాధింపుకు వినియోగిస్తున్నారని ఈడి, సిబిఐ బిజెపి జేబు సంస్థలుగా మారాయని

మిగతా 2లో..

# తుక్కుగూడకు కాంగ్రెస్.. దీక్షల్లో బిఆర్ఎస్



**ప్రజాపక్షం/ ఖమ్మం :** పార్లమెంటు ఎన్నికల ముందర క్రమేపి రాజకీయాలలో కదలిక మొదలైంది. జన జాతర పేరిట హైదరాబాద్లోని తుక్కుగూడ లో కాంగ్రెస్ జరిపిన బహిరంగ సభకు ఉమ్మడి ఖమ్మంజిల్లా నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి వెళ్లారు. నియోజక వర్గ ఇంచార్జిలు, మండల నాయకులు ప్రతి గ్రామం నుంచి వాహనాలు బయలుదేరేవిధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. జిల్లాకు చెందిన మంత్రులు మల్లు భట్టివిక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలతో ద్వితీయ శ్రేణి నాయకత్వం కార్యకర్తల తరలింపుపై దృష్టి

-బిఆర్ఎస్ రైతు నిరసన దీక్షలు
-పెద్ద ఎత్తున తరలిన కాంగ్రెస్ కార్యకర్తలు

మిగతా 2లో..

# తెలంగాణ - ఛత్తీస్గఢ్ సరిహద్దుల్లో ఎన్కౌంటర్

## ముగ్గురు మావోయిస్టులు మృతి



**ప్రజాపక్షం/భద్రాచలం :** తెలంగాణ రాష్ట్రంలోని ములుగు జిల్లా వెంకటాపురం ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని పూజారి కాంకేరీ జిల్లా అటవీ సరిహద్దుల్లో గల కర్రెగుట్టల్లో శనివారం ఎన్కౌంటర్ చోటు చేసుకుంది. ఈ ఎదురు కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. ఇందులో నిషేదిత మావోయిస్టు పార్టీ ప్లాటినం రెండో కమాండర్ సంతోష్ అలియాస్ సాగర్, అలియాస్ శ్రీధర్ లు ఉన్నట్లు తెలుస్తోంది. మృతదేహాలతో పాటు

మిగతా 2లో..

- నిర్ధారించిన బీజాపూర్ ఎస్పి జితేంధర్ యాదవ్
- ముమ్మర గాలింపు చర్యలు
- మావోయిస్టులకు వరుస ఎదురుదెబ్బలు
- బిక్కుబిక్కుమంటున్న అటవీ గ్రామాలు

# ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు చర్యలు

**కలెక్టర్ విపి గౌతమ్**





**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ప్రభుత్వ స్థలాలకు ఫెన్సింగ్ ఏర్పాటు చేసి నిఘాతో పరిరక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ తెలిపారు. శనివారం నూతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలువైన ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ స్థలాలు గుర్తింపు చేసి అట్టి వాటిపై భూ రక్షణ బృందాలు తీసుకున్న చర్యలపై కలెక్టర్ సమీక్షించారు. ఖాళీ స్థలాల్లో క్రమబద్ధీకరణ జీవో నెం. 59లో చేసుకున్న దరఖాస్తులు, తిరస్కరణకు గురైన చోట వెంటనే స్థలాలు స్వాధీనం చేసుకుని ఫెన్సింగ్, సిసి కెమెరాలు ఏర్పాటు చేసి రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. బృందాలు క్షేత్ర పరిశీలన చేసి చర్యలు తీసుకోవాలన్నారు. రక్షణ బృందాలు క్రియాశీలకంగా పని చేయాలని, ప్రతి ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించాలన్నారు. సర్వే నెం. 37 లో స్వాతంత్ర్య సమరయోధులు, ఎక్స్ సర్వీస్ మెన్లకు కేటాయించిన 439 ప్లాట్లలో ఓపెన్ ప్లాట్లు 267, తాత్కాలిక నిర్మాణాలు 54, శాశ్వత నిర్మాణాలు 11, బేస్‌మెంట్లు 106, పాక్షిక నిర్మాణాలు ఒకటి ఉన్నట్లు వీటిపై సమగ్ర విచారణ జరిపి అసైన్డ్ దారులకు చట్ట ప్రకారం నోటీసులు ఇచ్చి ఆధారాలతో హాజరు కావాలని తెలపాలన్నారు. పువ్వాడ ఉదయ్ నగర్‌లో ఖాళీ ప్లాట్ల విషయమై చర్యలు చేపట్టాలన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్లలో 33 ఇండ్లకు తాళాలు, 20 ఇండ్లు అద్దెకు, ఒక ఇల్లు విక్రయించడం జరిగిందని వీటిపై నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ స్థలాల్లో ఉన్న నిర్మాణాలను గుర్తించి తొలగించాలన్నారు. కోర్టు కేసులో ఉన్న స్థలాల విషయమై ఫాలోఅప్ చేయాలన్నారు. విలువైన ప్రభుత్వ భూముల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి అన్యాక్రాంతం కాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, నగర పాలక సంస్థ కమిషనర్ ఆదర్శ్‌సురభి, శిక్షణ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో రైతులకు అన్యాయం

**మంచుకొండలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు నిరసన దీక్ష**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** కాంగ్రెస్ పాలనలో రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని బిఆర్ఎస్ నేతలు తెలిపారు. బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆదేశాల మేరకు శనివారం మంచుకొండలో బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో రైతు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లోనే 200 మంది రైతులు చనిపోయారన్నారు. రైతుల పంటలకు సాగునీటిని అందించడంలో, కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్లే నేడు వ్యవసాయ రంగం దయనీయ పరిస్థితి నెలకొందన్నారు. సాగునీరు లేక ఎండిన పంటలను చూడలేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. కరెంటు సరఫరా సరిగ్గా లేక, సాగునీరు, మద్దతు ధర లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్ సారథ్యంలో పదేళ్లు రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉన్నారన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ అసమర్థ పాలన వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 25 వేల పరిహారాన్ని చెల్లించాలని, ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు రూ. 25 లక్షల పరిహారాన్ని అందించాలన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, రెండు లక్షల రైతు రుణమాఫీ, రూ.15వేల రైతు భరోసా, రూ. 500 అదనపు బోనస్ వంటి హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వీరునాయక్, కుర్రా భాస్కర్‌రావు, భూక్యా లక్ష్మణ్ నాయక్, ఎంపిటిసి తేజావత్ రాణి శంకర్, కాపా భూచక్రం, పెంట్యా, మోహన్, విజయ్, లక్ష్మి, చందర్, హుస్సేన్, రవి, సూర్య, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు వేతనాలు చెల్లించాలి





**ప్రజాపక్షం/ మధిర :** ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు ప్రభుత్వం తక్షణమే వేతనాలను అందించాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి తేలప్రోలు రాధాకృష్ణ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని దెందుకూరులో ఉపాధిహామీ పనులను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ కూలీలకు కనీస వేతనం రూ.600 ఇవ్వాలని, పని ప్రదేశాల్లో టెంటు, మెడికల్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు ఉపాధిహామీ కూలీలకు గత మూడు నెలలుగా డబ్బులు చెల్లించటం లేదని, కొలతల ప్రకారం పనిచేసినా రోజు కూలీ రూ.100కూడా రావటం లేదని, 11గంటల తర్వాత కూడా పనులు చేయిస్తున్నారన్నారు. ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం స్పందించి ఉపాధిహామీ కూలీలకు వేతనాలు చెల్లించాలని, కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు సిపిఎం నాయకులు, ఉపాధి కూలీలు ఉన్నారు.

# కొనసాగుతున్న కాలువ కట్టపై గస్తీ



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** తాగునీటి అవసరాల కోసం విడుదల చేసిన నీటిని సక్రమంగా ఖమ్మం చేరేలా అధికార యంత్రాంగ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంది. కాలువ కట్ట లపై పెద్ద ఎత్తున అధికారులు గస్తీ పెంచారు. పాలేరు రిజర్వాయర్ నుంచి ఖమ్మం వరకు ఎలాంటి ఆటంకాలు లేకుండా అన్ని శాఖల అధికారుల తో పాటు పోలీసుల ను గస్తీ ఉంచారు. నేలకొండపల్లి మండలం లోని అమ్మగూడెం, రాజేశ్వరపురం యూటీ వద్ద లీక్‌లు కాకుండా తగిన చర్యలు తీసుకున్నారు. కాలువ కట్ట కు ఇరువైపులా ఉన్న విద్యుత్ మోటార్ల ఫీజ్‌లను తొలిగించారు. మండల స్థాయి అధికారులతో పాటు, ఇరిగేషన్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు రాత్రింబవళ్లు నీటి సంరక్షణ కోసం విధులు నిర్వహిస్తున్నారు. మరో మూడు రోజుల వరకు గస్తీ ఉండవచ్చునని అధికారులు పేర్కొంటున్నారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జన జాతర సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు





**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** కాంగ్రెస్ ఆధ్వర్యంలో తుక్కుగూడలో జరిగే జన జాతర సభకు రఘునాథపాలెం మండలం నుంచి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. శనివారం హైదరాబాద్‌లోని తక్కుగూడలో జరిగే జన జాతర సభకు మండలంలోని పలు గ్రామ పంచాయితీల నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. సభకు సంబంధించి కాంగ్రెస్ నాయకత్వం గ్రామాల్లో బస్సులను ఏర్పాటు చేసింది. ఉదయం బస్సుల ద్వారా కాంగ్రెస్ శ్రేణులు సభకు తరలి వెళ్లారు. ఖమ్మం నగరంలోని పలు డివిజన్ల నుంచి కాంగ్రెస్ నాయకులు సభకు తరిలారు. బస్సులు, ఇతర వాహనాల ద్వారా సభకు నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు.

# తుక్కగూడకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** హైద్రాబాద్ లోని తుక్కగూడ లో జరిగే కాంగ్రెస్ జన జాతర బహిరంగ సభ కు నేలకొండపల్లి మండలం నుంచి పెద్ద ఎత్తున తరలివెళ్లా రు. రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనాలు పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. శనివారం మండల కేంద్రం లోని వాహనాల ర్యాలీ ని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...కాంగ్రెస్ సభ తో ప్రతిపక్షాలకు దిమ్మతిరగాలని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల కు ముందే బీఆర్ఎస్ పనైపోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కట్టెకోల సుధాకర్, నాయకులు భధ్రయ్య, కోడాలి గోవిందరావు, చెరువు స్వర్ణ, కుక్కల హనుమంతరావు, గరిడేపల్లి రామారావు, కొమ్మినేని విజయ్, బోయిన వేణు, మక్తాల రామకృష్ణ, యడవల్లి హుస్సేన్‌గౌడ్ పాల్గొన్నారు.

పోటో రైటప్, 03, పాఠశాల కు నిప్పుపెట్టటంతో దగ్ధమైన ఫర్నీచర్.

# పాఠశాల గదికి నిప్పటించిన దుండగులు

**-తగలబడిన ఫర్నీచర్, రికార్డులు**



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** మద్యం మత్తులో దుండగులు రెచ్చిపోయారు. పాఠశాలకు నిప్పుపెట్టి పైశాచికత్వం పొందినట్లు గా అనిపిస్తుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలం లోని బైరవునిపల్లి ప్రభుత్వ పాఠశాలలో స్టోర్ గదికి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టటంతో గది కాలింది. అందులో ఉన్న టీవీ, ఫర్నీచర్, రికార్డులు కాలిపోయాయి. శనివారం పాఠశాలలో మధ్యాహ్న భోజనం వండేందుకు స్టోర్ గది ని తెరిచి చూడగా...తగలబడ్డ విషయంను గుర్తించారు. వెంటనే ప్రధానోపాధ్యాయుడికి సమాచారం అందించారు.పాఠశాల ఆవరణలో మద్యం సీసాలు, దూమపానం కు సంబంధించిన వాటిని అక్కడే పడేశారు. మద్యం మత్తులో పాఠశాల గది వెనక ఉన్న కిటికి నుంచి చిన్న సందులో నుంచి నిప్పు అంటించనట్లు తెలుస్తుంది. స్తానిక ప్రధానోపాధ్యాయుడు కోటేశ్వరరావు పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఘటనాస్థలాన్ని పంచాయతీ కార్యదర్శి కె.నాగేశ్వరరావు సందర్శించి వివరాలు సేకరించి, మండల అధికారులకు తెలియజేశారు.

# మెకానిక్ కుటుంబానికి ఆర్థిక సాయం




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** టూ వీలర్ మెకానిక్ యూనియన్ ఆధ్వర్యంలో మెకానిక్ కుటుంబానికి శనివారం ఆర్థిక సాయం అందించారు. ఖమ్మంలో టూ వీలర్ మెకానిక్ గా పని చేస్తున్న ఎస్‌కె నాగులమీరా గత నెలలో కిడ్నీ ఆపరేషన్ జరిగింది. వైద్యులు సూచనల మేరకు ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. నాగులమీరా పరిస్థితి తెలుసుకున్న యూనియన్ సభ్యులందరూ కలిసి ఆ కుటుంబానికి రూ. 10వేల ఆర్థిక సహాయాన్ని సంఘం అధ్యక్షులు వంగాల కొండలరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కొండల రావు మాట్లాడుతూ మెకానిక్ కుటుంబాలకు యూనియన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. యూనియన్ సభ్యత్వం కలిగిన మెకానిక్‌లకు యూనియన్ అండగా నిలుస్తుందన్నారు. ఆపదలో ఉన్న మెకానిక్ కుటుంబాలకు ఆర్థిక సాయం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీను, మురళీ, రమేష్, నాగేశ్వరరావు, గంగరాజు, లాలయ్య, రవి, శేషు, హరి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ కిడ్జ్‌లో ఘనంగా రంజాన్ వేడుకలు




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని శనివారం పాఠశాలలో వేడుకలను నిర్వహించారు. మతసామరస్యాన్ని చాటుతూ చిన్నారులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. విద్యార్థులు పవిత్ర ఖురాన్ చదువుతూ నమాజ్‌లో పాల్గొన్నారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు. సేమియాలు పంచుకుంటూ ఆత్మీయతను కనబర్చారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ పవిత్ర రంజాన్ దీక్షా దక్షతకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. రోజంతా కఠిన ఉపవాస దీక్షలో పాల్గొనడం వల్ల శారీరక, మానసిక, ఆధ్యాత్మికత వెల్లివిరుస్తుందన్నారు. అందరు కలిసి మెలిసి ఐక్యతను చాటుతూ మత సామరస్యాన్ని తెలియజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎన్నికల పరిశీలకునిగా మహమ్మద్ ఖాన్



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షులు మహమ్మద్ ఖాన్ ను నియమించారు. ఈ మేరకు శనివారం ఏఐసిసి తెలంగాణ మైనార్టీ విభాగం ఉత్తర్వులు విడుదల చేశారు. ఎంపి ఎన్నికల నేపథ్యంలో మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గాల వారీగా పరిశీలకులను నియమించారు. ఈసందర్భంగా మహమ్మద్ ఖాన్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు బాధ్యత అప్పగించినందుకు ఏఐసిసి. టిపిసిసి అధిష్టానానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగంకు కృతజ్ఞతలు తెలిపారు. నియామకానికి సహకరించిన ఏఐసిసి మైనార్టీ విభాగ రాష్ట్ర అధ్యక్షులు, రాజ్యసభ ఎంపి ఇమ్రాన్ ప్రతాప్ ఘరి, తెలంగాణ రాష్ట్ర మైనార్టీ విభాగం ఇన్‌చార్జ్ ఫర్హాన్ అజ్మీ, కాంగ్రెస్ పార్టీజిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య, పినపాక ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లులకు ధన్యవాదాలు తెలుపుతూ తన శక్తివంచన లేకుండా ఎంపి అభ్యర్థి బలరాం నాయక్ గెలుపే ధ్యేయంగా పని చేస్తానని నియోజకవర్గాల పరిశీలకులుపుకొని ఐక్యంగా పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు.

## ఎన్‌డిఎలో 58వ ర్యాంకు సాధించిన మధిర విద్యార్థి



**ప్రజాపక్షం/ మధిర :** ఇటీవల విడుదలైన ఎన్‌డిఎ(నేషనల్ డిఫెన్స్ అకాడమీ) ఫైనల్ ర్యాంకింగ్‌లో ఖమ్మం జిల్లా మధిరకు చెందిన కొండూరు చరణ్‌శ్రీవాత్సవ్ 58వ ర్యాంకు సాధించడం జరిగింది. శ్రీవాత్సవ్ తల్లిదండ్రులు కొండూరు యలమందరావు, సుజాత ఇరువూరు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. ఎన్‌డిఎలో జాయినింగ్ కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఎంపిక ప్రక్రియలో చరణ్‌శ్రీవాత్సవ్ అత్యంత ప్రతిభ కనబర్చి ఎన్‌డిఎకు ఎంపిక కావటం పట్ల తల్లిదండ్రులు, మధిర పట్టణ ప్రముఖులు తదితరులు అభినందనలు తెలిపారు.

## తుక్కుగూడ సభకు కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/కారేపల్లి:** సింగరేణి మండలంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్ ఆధ్వర్యంలో తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభకు భారీగా కాంగ్రెస్ కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీను, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మేదరి టోని, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు వాంకుడోతు గోపాల్, సొసైటీ డైరెక్టర్ హీరాలాల్, జిల్లా నాయకులు గట్టు వీరభద్రం, బావ్‌సింగ్, మాన్‌సింగ్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## తరగతి గదిలో ఫోన్ మాట్లాడితే చర్యలు



**ప్రజాపక్షం/కరకగూడెం:** మండల పరిధిలోని ఆశ్రమ పాఠశాల నందు బోధన సమయంలో ఉపాధ్యాయులు చరవాణిలో మాట్లాడితే చర్యలు తప్పవని ఏటీడీఓ నరసింహారావు అన్నారు. ఈ మేరకు శనివారం మొన్న వచ్చిన ప్రజాపక్షంలో కథనానికి చిరు మల్ల ఆశ్రమ పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తరగతి గదిలో పిల్లలతో కూర్చొని మాట్లాడుతూ చదువు చెప్పే సమయంలో ఉపాధ్యాయులు చరవాణిలో మాట్లాడుతారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పిల్లల యొక్క ప్రతిభ ఎలా ఉందని పరీక్షించారు. గణితం, సామాన్య శాస్త్రంలో, ఇంగ్లీష్ వెనుక బడి ఉన్నారని, ఆ పుస్తకంలో ఉన్న ప్రాక్టీస్ పేపర్లను ఉపాధ్యాయుడు చేయించలేదని అసంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం భోజన సమయంలో విద్యార్థులతో కూర్చొని భోజనం చేశారు. విద్యార్థులకు సక్రమమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. స్కూల్ సమయంలో ఫోను వాడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## సిపిఐ అభివృద్ధికి కృషిచేసిన తుళ్లూరు చిన్నసత్యం

**వర్ధంతి కార్యక్రమంలో సిపిఐ నేత బాగం**



**ప్రజాపక్షం/కొణిజర్ల :** మండల పరిదిలోని తనికెళ్లలో సిపిఐ సీనియర్ నాయకులు తుళ్లూరు చిన్నసత్యం 17వ వర్ధంతి కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. పార్టీస్థూపానికి సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతురావు పూలమాలవేశారు. పార్టీ పతాకాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా బాబు ఆవిష్కరించారు. ఈసందర్భంగా బాగం హేమంతురావు మాట్లాడుతు పార్టీ అభివృద్ధికి తుళ్లూరు చిన్న సత్యం చేసిన సేవలు మరువలేనివని అభివృద్ధిలో ఆయనది క్రియాశీలక పాత్ర అని అన్నారు. పార్టీని ప్రతి ఎన్నికల్లోను గెలిపించేందుకు ఆయన ఎంతో కృషి చేశాడని కొనియాడారు. నీటి సంఘం అధ్యక్షుడిగా పనిచేసి రైతుల పంటలు ఎండిపోకుండా కృషిచేశాడని పేర్కొన్నారు. గ్రామశాఖ కార్యదర్శిగా పనిచేసి పార్టీకి ఆస్తులను కూడబెట్టడంలో ఆయన పాత్ర ఎంతో ఉందని అన్నారు. గ్రామంలో అందరిని కలుపుకొని పోయేవాడని వివాదరహితుడుగా పేరు సంపాదించున్నాడని వివరించారు. ప్రాజసమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమలు చేసినట్లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బిజేపిని ఓడించాలని పిలుపునిచ్చారు. బిజేపి పాలనలో నిత్యావసర సరుకులు , పెట్రోల్ , గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగి పేద , మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తనికెళ్ల గ్రామశాఖ కార్యదర్శి యాసా వెంకటేశ్వరరావు , సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా బాబు , జిల్లా నాయకులు పివి రావు , మాజీ సర్పంచ్ గడల సీతారామయ్య, విశ్రాంత ఉపాధ్యాయులు కొణపర్తి విష్ణుమూర్తి , చెరుకుమల్లి వెంకటయ్య, పయ్యావుల నరసింహారావు , కట్ల సత్యం , కవిడ వీరభద్రం , తుళ్లూరు మురళీకృష్ణ , బాలస్వామి , బాసా నాగరాజు , గుమ్మిడెల్లి సైదారావు , గుమ్మిడెల్లి లింగమూర్తి , చిన్నసత్యం కుమారుడు తుళ్లూరు రమేష్ , కుటుంబసభ్యులు , సిపిఐ కార్యకర్తలు , సానుభూతిపరులు పాల్గొన్నారు.

## ఎస్‌బిఐటిలో ముగిసిన శిక్షణా తరగతులు




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** విద్యార్థులకు విద్యతో పాటు వృత్తి నైపుణ్య మేళకువలు కూడా అవసరమని కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఆరు రోజులు కళాశాలలో నిర్వహించిన వృత్తి నైపుణ్య శిక్షణా తరగతులు శనివారం ముగిశాయి. ముగింపు వేడుకలకు హాజరైన కృష్ణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పలు ప్రవేశ పరీక్షలకు సమయపాలనతో పాటు మేళకువలు కూడా ముఖ్యమన్నారు. సిఆర్‌టి పేరుతో నిర్వహించే ఈ శిక్షణా తరగతులు విద్యార్థులకు పలు బహుళ జాతి కంపెనీల ఎంపికలో క్రియాశీలకంగా ఉంటుందన్నారు. ఈ శిక్షణలో తక్కువ సమయంలో ప్రశ్నలకు సమాధానం ఇచ్చే మేళకువలు, ఎనలిటికల్ స్కిల్స్ పై అవగాహన కల్పిస్తారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జి. ధాత్రి తెలిపారు. ఈ శిక్షణలో సిఎస్‌సి, ఈసిఈ, ఈఈఈ, మెకానికల్, సివిల్ విద్యార్థులకు అందించామని తెలిపారు. దీని ద్వారా అన్ని పోటీ పరీక్షలకు సిద్ధంగా ఉంటారని వారు తెలిపారు. ఆప్టిట్యూడ్, రీజనింగ్ తో పాటుగా ప్రాబ్లమ్ సాల్వింగ్ పై అవగాహన కల్పించామని కళాశాల ప్రిన్సిపాల్ జి. రాజ్‌కుమార్ తెలిపారు. జాతీయ స్థాయిలో జరిగే బహుళ జాతి కంపెనీల ప్రవేశానికి కావాల్సిన పూర్తి శిక్షణను ఆరు రోజుల్లో అందించామని తెలిపారు. టివిఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ వంటి కంపెనీల రిక్రూట్‌మెంట్ ను అనుసరించి గతంలో వచ్చిన ప్రశ్నా పత్రాలను నమూనగా తీసుకుని శిక్షణనిచ్చినట్లు వారు తెలిపారు. అనంతరం శిక్షకులను అభినందించి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో శిక్షకులు బాషా, పి. ధీరజ్, కె. దుర్గాప్రసాద్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె. అమిత్ బిందాజ్, అకాడమిక్ డైరెక్టర్లు గంధం శ్రీనివాసరావు, ఎవివి శివప్రసాద్, జి. ప్రవీణ్‌కుమార్, జే. రవీంద్రబాబు, ఎన్. శ్రీనివాసరావు, టిపివో ఎన్. సవిత, కో ఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మాయమాటలతో.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది

**- నాడు పచ్చగున్న పాలేరు.. నేడు ఎండిపోయింది**
**- కేసులు, వేధింపులకు భయపడే ప్రసక్తే లేదు**
**- రైతుదీక్షలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధు**



**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** మాయమాటలతో ప్రజలను మభ్య పెట్టి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు విమర్శించారు. శనివారం ఖమ్మం రూరల్ మండలంలోని వరంగల్‌క్రాస్‌రోడ్డులో పాలేరునియోజకవర్గస్థాయి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహా రైతుధర్నాను నిర్వహించారు. దీనిని బీఆర్ఎస్ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు బెల్లం వేణు అధ్యక్షతన జరిపారు. ఈ సందర్భంగా తాతా మధు మాట్లాడుతూ...తెలంగాణ రాష్టాన్ని సాధించడంతో పాటు 10సంవత్సరాలు సుపరిపాలన అందించి భారత దేశంలోనే నెంబర్ 1గా సీఎం కేసీఆర్ తీర్చిదిద్దారాన్నరు. కానీ కాంగ్రెస్ పార్టీ డిసెంబర్‌లో అధికారంలో వచ్చిన 110రోజులలోనే రాష్ట్రం రాక ముందు కాంగ్రెస్ పాలనలో ఏవిధంగా ఉందో మరల ఇప్పుడు అవే పరిస్థితులు కనిపిస్తున్నాయన్నారు. సాగు,తాగు నీరుకు ఇబ్బందులు ఏర్పడటంతో రైతుల కండ్ల ముందే పంటలు ఎండిపోయి బోరున విలపిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి పరిపాలన చేతగాక,నైపుణ్యం,ఆలోచన లేక తెలంగాణ రాష్ట్రం వట్టిపోతుందన్నారు. సాగర్‌లో కాళేశ్వరం ప్రాజెక్టులో నీళ్ల ఉండి కూడా వదలండం లేదన్నారు. చివరకు కేసీఆర్ ప్రజల్లోకి వచ్చి ప్రజల పక్షాన గొంతెత్తి బెదిరి నీళ్ల విడుదల చేస్తున్నారన్నారు. అప్పులు తీసుకొని రైతులు తక్షణం పంటరుణాలు తీసుకోవాలని రెచ్చగొట్టిన రేవంత్‌రెడ్డి చివరకు రైతులను డిఫాల్టర్లుగా చేస్తున్నారని మండిపడ్డారు. రైతులకు తక్షణం ధాన్యం క్వింటాకు రూ.500బోనస్,అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రైతుబంధు,రైతురుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు ఉద్యమాలు,కేసులు, జైళ్లు కొత్తకాదన్నారు.



ప్రజలు, రైతుల కోసం ఎలాంటి వేధింపులు, కేసులనైనా ఎదుర్కోవడానికి శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పాలనలో పాలేరు పచ్చందాలను నింపుకుందని, కానీ ఇప్పుడు బీడులు బారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అది జీర్ణించుకోలేని జిల్లా కాంగ్రెస్ నాయకులు ప్రాజెక్టుల పేరుతో అవినీతి జరిగిందని అస్తవాలు మాట్లాడుతున్నారన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నటువంటి పెద్దలు నాడు కేసీఆర్‌తోనే ఉన్నారని, భక్తరామదాసు ప్రాజెక్టులో ఏ అవినీతి జరిగిందో చెప్పాలన్నారు. కాంగ్రెస్ అంటేనే కరువు, కాటకాలు అని ప్రతి ఒక్కరికి తెలుసునన్నారు. నాటి సీఎం కేసీఆర ప్రవేశపెట్టిన అనేక రైతు సంక్షేమ పథకాలను నేటి ప్రభుత్వం తుంగలో తొక్కి, ఆరుగ్యారెంటీల పేరుతో కాలయాపన చేస్తుందని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ ఛైర్మన్ మరికంటి ధనలక్ష్మి ,జెడ్పిటీసీ యండపల్లి వర ప్రసాద్, ఎంపీపీ బెల్లం ఉమా, వైస్ ఎంపిపి గుడిబోయిన దర్గయ్య,సుడా డైరెక్టర్ గూడా సంజీవరెడ్డి, నేలకొండపల్లి మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జర్పుల లక్ష్మణ్, మారెమ్మగూడి చైర్మన్ మట్టా వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ తేజావత్ బాలకృష్ణ, వేమూరి విజయలక్ష్మి ఎల్లయ్య నాయక్, బీఆర్ఎస్ నాయకులు ముత్యం పెద్ద కృష్ణారావు, బానోత్ వీరన్న, షేక్ మైబల్‌సాబ్, ఏపూరి తరుణ్, నారపాటి రమేష్, వెంపటి ఉపేందర్, షేక్ రఫీ, నాలుగు మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూ కబ్జా గ్యాంగ్‌లను ఉపేక్షించవద్దు

**-ఐజిపి ఏవీ రంగనాథ్**
**-అర్బన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ**






**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** భూ కబ్జా గ్యాంగ్‌లను ఉపేక్షించవద్దని మల్టీ జోన్ 1 ఐజిపి ఏవీ రంగనాథ్ తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం జిల్లాకు వచ్చిన ఐజిపి రంగనాథ్ పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి ఖమ్మం ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించారు. సమస్యల పరిష్కారం కోసం పోలీస్ స్టేషన్‌లో ఇటీవల ఫిర్యాదు చేసిన బాధిత ఫిర్యాదు దారులతో ఐజిపి నేరుగా ఫోన్‌లో మాట్లాడారు. పోలీస్ స్టేషన్‌లో పోలీస్ అధికారులు స్పందించిన తీరును అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ అక్రమ దందాలతో బాధితులను బెదిరించి దౌర్జన్యాలు, దాడులు చేసే వారిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలన్నారు. క్రిమినల్ చర్యలు ఉన్నప్పటికీ సివిల్ కేసులని వదిలేస్తే కబ్జాలు, దాడులు, దౌర్జన్యాలు పెరిగే అవకాశం ఉంటుందనే విషయాన్ని పోలీస్ అధికారులు గ్రహించి అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. సామాన్యులకు న్యాయం జరిగినప్పుడే సమస్యలు ఉన్నా ప్రజలు నిర్భయంగా ఫిర్యాదులు చేస్తారని ఆయన తెలిపారు. ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని, శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. కేసుల నమోదు విషయంలో తాత్సర్యం చేయవద్దన్నారు. విధి నిర్వహణలో రోల్ క్లారిటీ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌పిలు అవినాష్‌కుమార్, మౌనిక, ఖమ్మం నగర ఏసిపి రమణమూర్తి పాల్గొన్నారు.

# జోరుగా పేకాట..!



**-అటవీ ప్రాంతాల్లో గుట్టుగా స్థావరాలు..**
**-లక్షల్లో చేతులు మారుతున్న నగదు..**
**-పొలిటికల్ కనుసైగల్లో కొనసాగుతున్న పేకాట..**
**-పోలీసులు దృష్టిసారించాలని వేడుకోలు..**

**ప్రజాపక్షం/పినపాక:** మండల వ్యాప్తంగా గ్రామాల్లో పేకాట జోరుగా సాగుతోంది. స్థావరాలు ఏర్పాటు చేసి మరి ఆడిస్తున్నాను. రోజుకు లక్షల్లో చేతులు మారుతూ వేల కుటుంబాలు రోడ్డు పాలవుతున్నాయి. బైకులు, ఫోన్లు బంగారం లాంటి విలువైన వస్తువులు తాకట్టు పెడుతూ తమ జీవితాలను అంధకారం చేసుకుంటున్నారు. రాజకీయ నాయకుల అండతో జోరుగా సాగుతుండడంతో అధికార పోలీస్ యంత్రాంగం చర్యలు తీసుకునేందుకు వెనకాడుతోందని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. గ్రామాలతో పాటు అటవీ ప్రాంతాలలో పేకాట స్థావరాలు జోరుగా కొనసాగుతున్నాయి. రోజుకి లక్షల్లో కొనసాగుతుందని దీనికి అండగా పొలిటికల్ లీడర్స్ ఉన్నారని ప్రతి నోటా, ప్రతి చోట ప్రజల నుంచి వినిపిస్తుంది. ప్రతి గ్రామంలో రోడ్ల మీద కూర్చుంటే చాలు పేకాటలో డబ్బులు పోయి, బైక్‌లు, బంగారం పలు వస్తువులు తాకట్టు పెట్టుకొన్న సంగతులే చెవులు కోరుకుతున్నాయని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఎక్కడ తమ ఇంట్లో వాడు వెళ్తున్నాడో అని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. పినపాక మండలంలో కొందరు పొలిటికల్ లీడర్లు అండగా పేకాటకు ఉన్నారని అందుకే స్థావరాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు రెచ్చిపోతున్నారు. పోలీసులు పట్టుకుంటారనే భయం కూడా లేకపోవడంతో పలువురు పెద్ద ఎత్తున పేకాట ఆడేందుకు తరలి వెళ్తుతున్నట్లు సమాచారం. పలువురు యువత సైతం పూర్తిగా పేకాటాడే పరిమితం అవుతున్నారని ఆరోపణలు. బైకులు, బంగారం తాకట్టుకు తరలిపోతున్నాయి. దీంతోపాటు పేకాటరాయుళ్ల నుండి గ్రామాల్లో ఉండే లీడర్లు డబ్బులు వసూలు చేస్తున్నట్లు వినికిడి. దీంతో ఎన్నో కుటుంబాలు రోడ్డు పాలవుతున్నాయి. పేకాట నిర్వాహకుడికి రోజు డబ్బులు చెల్లించాలి. పోలీసులు వస్తున్నారా లేదా కాపాలా వారికి 1000 రూపాయలు కూలీ ఇస్తున్నారు. వీరు నాలుగు దిక్కులు కాపలా కాస్తూ ఉండాలి. వీరికే ఇంత ఇస్తే అక్కడ కొనసాగే ఆట ఎంత అంటారా..? లక్షల్లోనే చేతులు మారుతున్నాయి. గ్రామాలలో పలుచోట్ల ప్రజలు ఇంత బహిరంగంగా పేకాట ఆడుతున్నా.. పోలీసులకు కనీస సమాచారం లేకపోవడం, తనిఖీలు చేపట్టకపోవడంతో పలు అనుమానాలకు దారితీస్తుంది. ఇప్పటికైనా స్పందించి తనిఖీలు చేపట్టాలని, పేకాట పై నిఘా ఉంచి స్థావరాలను గుర్తించి నిర్వహించే వారిపై చర్యలు తీసుకొని యువత భవిష్యత్తును కాపాడాలని మండల వాసులు కోరుతున్నారు.

## మాస్‌లైన్ మండల కార్యాలయానికి శంకుస్థాపన




**ప్రజాపక్షం/కారేపల్లి:** సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కారేపల్లి మండల కార్యాలయానికి అమరుడు గండి యాదన్న భవన్‌గా నామకరణ చేసి శనివారం మండల కేంద్రంలో ఆఫీస్ నిర్మాణాన్ని శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్యపాల్గొని కార్యాలయ స్థలంలో ఎర్రజెండాని ఆవిష్కరించి కార్యాలయానికి యాదన్న స్మారక భవన్‌గా పేరు నామకరణం చేశారు. ఈ సందర్భంగా గుమ్మడి నరసన్న మాట్లాడుతూ కామ్రేడ్ యాదన్న దశాబ్దాల కాలం పాటు ఈప్రాంత ప్రజల దైనందిన సమస్యలపై ఎన్నో పోరాటాలు నిర్వహించాడని అనేక మందికి అండదండగా ఉన్నారని ఆయన స్మారకంగా ఆఫీస్ నిర్మాణం ఎంతో ఆనందదాయకమని ఆయన అన్నారు. ప్రజా సమస్యలపై పోరాట కేంద్రంగా వర్ధిల్లాలని ఆయన అభిలాషించారు. యాదన్న పేరిట స్మారక భవన్‌కు స్థలాన్ని దానంగా ఇచ్చిన బాబుకు ఆయన విప్లవ వందనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజల అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, ప్రజలు తరపున నిజాయితీగా పోరాడేందుకు ఇవాళ కమ్యూనిస్టుల అవసరమని, ఇలాంటి కమ్యూనిస్టులకు ఒకే కేంద్రం కూడా అవసరమని, ఈ విప్లవ కేంద్రం నుండి మండల ప్రజల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించేందుకు అనువుగా మారాలని, ఈ బిల్డింగ్ నిర్మాణానికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని, ఆదుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ యాదన స్మారక భవనం నుండి మండలంలో ఉన్న ప్రజలందరికి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాల కేంద్రంగా అభివృద్ధి కావాలని అన్నారు. యాదన్న జీవితాంతం అట్టడుగు వర్గాల ప్రజల కోసం తన జీవితాన్ని ఆరోగ్యాన్ని కుటుంబాన్ని సైతం వదిలి పనిచేశబూడని ఆయన చేసిన త్యాగం మరవకుండా మనందరం ప్రజల తరపున పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చంద్ర అరుణ, ఆవుల వెంకటేశ్వర్లు, ఆవుల అశోక్, నాయని రాజు, ఖమ్మం డివిజన్ కార్యదర్శి ఝాన్సి, శివలింగం, జాలోత్ కృష్ణ, గుమ్మడి సందీప్, రాకేష్, వడ్డే వెంకటేశ్వర్లు, తేజనాయక్, సత్తిరెడ్డి, వీరన్న, గుమ్మడి సరోజిని, సత్తిరెడ్డి, నాగేశ్వరరావు, యాకోబు, షావలి, యాదన్న కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 17వ తేదీ నుంచి సంత రద్దు

**ప్రజాపక్షం/బూర్గంపాడు:** బూర్గంపాడు గ్రామ పంచాయితీ పరిధిలో ఇప్పటి వరకు ఏర్పాటు చేసినటువంటి సంతను ఈనెల 17వ తేదీ నుంచి పూర్తిగా రద్దు చేయడమైనదని గ్రామ పంచాయితీ ఈవో కొమరం సమ్మయ్య శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయితీ పరిధిలో ప్రభుత్వ స్థలం లేనందున ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటి వరకు నిర్వహిస్తున్న సంత ఆర్అండ్‌బి రోడ్డుకు ఇరువైపులా ఉండటంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానిక పోలీసులు నోటీసులు జారీ చేస్తున్నందున సంతను రద్దు చేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అధికారుల ఆదేశాల మేరకు ప్రభుత్వానికి సంబంధించి ఖాళీ స్థలం దొరికినప్పుడు తిరిగి సంత నిర్వహించడం జరుగుతుందని అప్పటి వరకు సంత రద్దు చేయడం జరుగుతుందన్నారు.

## తుక్క గూడ సభకు కాంగ్రెస్ శ్రేణులు



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** జాతీయ కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో విడుదల సందర్భంగా హైదరాబాద్‌లోని తుక్కుగూడలో జరుగనున్న కాంగ్రెస్ సభకు బూర్గంపాడు కాంగ్రెస్ శ్రేణులు శనివారం తరలి వెళ్లారు. వారిలో లక్ష్మీపురం మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరెడ్డి, ఇండికా రమేష్, కైపు శ్రీనివాసరెడ్డి, బాదం రమేష్‌రెడ్డి, చల్ల వెంకట్‌నారాయణ, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్య ఉంటే సమాచారం ఇవ్వండి



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** మండల పరిధిలోని గ్రామాలలో నీటి సమస్య ఎక్కడ ఉన్న సమాచారం ఇవ్వాలని ఎంపిడివో, పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ అశోక్ అన్నారు. శనివారం మరమ్మతులు చేపట్టిన చేతి పంపులను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయితీ పరిధిలో 36 చేతిపంపులు ఉన్నాయని వాటిలో 12 రిపేర్లకు రాగా మరమ్మతులు చేపట్టినట్లు తెలిపారు. 13 మోటార్లకు గాను ఆరు రిపేరు రాగా యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేసినట్లు తెలిపారు. గ్రామాలలో వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని నీటి యద్దడి లేకుండా ముందస్తుగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదే విధంగా ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న కూలీలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా మంచినీరు. మెడికల్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని టెంట్ ఏర్పాటు చేసినట్లు, తదితర సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట సెక్రటరీ ఉపేందర్ ఉన్నారు.

## అన్ని దానాల్లో కన్నా రక్తదానం మిన్న



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** అన్ని దానాల్లో కెల్లా రక్తదానం గొప్పదని డాక్టర్ వెంకట ప్రకాష్ అన్నారు. గురువారం మద్దుకూరు గ్రామంలో జాయ్ స్మైల్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని మెడికల్ ఆఫీసర్ ప్రారంభించారు. యువకుల నుంచి రక్తాన్ని సేకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తం అత్యవసర సమయంలో రోగులకు ఎంతో ముఖ్యమని అటువంటి రక్తాన్ని దానంగా ఇవ్వటానికి ముందుకు వచ్చిన యువకులు నిర్వహణకు ఎంతో రుణపడి ఉంటారన్నారు. సమాజంలో మంచి చేసే ఫౌండేషన్‌లకు ఎల్లప్పుడూ ప్రజలలో గుర్తింపు ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో సిరి ఫౌండేషన్ ఛైర్మన్ హనీఫ్, జాయ్ స్మైల్ ఫౌండేషన్ నిర్వాహకులు రామకృష్ణ, కృష్ణవేణి పాస్టర్స్ లాజరస్ కృష్ణ, గ్రామ పెద్దలు నల్లమోతు రమణలు ఉన్నారు.

## శశికుమార్‌కి ఉద్యోగ విరమణ ఆత్మీయ అభినందన సమావేశం



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** కిచ్చనపల్లి యంపిపిఎస్ నందు పని చేసిన ఉపాధ్యాయులు మాచర్ల శశికుమార్‌కి ఉద్యోగ విరమణ ఆత్మీయ అభినందన సమావేవం మర్కోడు కాంప్లెక్స్ నందు ఘనంగా నిర్వహించారు. ఈసమావేశం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి బాబులాల్ అధ్యక్షత వహించారు. ఈసమావేశంలో ఆళ్లపల్లి జెడ్‌పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు కొమరం శాంతారావు, ఆశ్రమ హైస్కూల్ మర్కోడు ప్రధానోపాధ్యాయులు వై నాగేశ్వరరావు, టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు, టిఎస్‌యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఇస్లావత్ హతిరామ్, పిఆర్‌టియు మండల అధ్యక్షులు బి కిషన్, టిపిస్‌టిటిఎఫ్ ఇస్లావత్ నరేష్, రమేష్, ఏటిఎఫ్ మండల నాయకులు ఎస్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు హరినాథ్, రవి, భోజ్య, యం రాంబాబు, బాలు, సత్యానారాయణ, నాగలక్ష్మి , సమ్మక్క, శైలజ, రాధ, రమేష్, రాందాస్, వీరన్న, సుజాత, జోగయ్య, బాలకృష్ణ, వసంతరావు, గ్రామ పెద్దలు అనుమోల వెంకన్న, ఈశ్వరోజు అంజయ్య, కిచ్చనపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు నమోదు, వినియోగంపై అవగాహన కల్పించాలి

## జిల్లా ఎన్నికల అధికారి విపి గౌతమ్



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ఓటరుగా నమోదు, ఓటు హక్కు వినియోగం పై ప్రజలకు అవగాహన కల్పించి చైతన్యం తేవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విపి గౌతమ్ తెలిపారు. శనివారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విపి గౌతమ్ నూతన కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్ లో స్వీప్ కోర్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటు హక్కుపై ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని, ఓటు ప్రాముఖ్యత తెలిసేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టి చైతన్యం తేవాలన్నారు. ఫ్లెక్సీలు, హోర్డింగులు ఏర్పాటు చేయాలని, స్వచ్ఛత ఆటోలు, శానిటేషన్ ఆటోల ద్వారా ప్రచారం చేయాలన్నారు. కళాశాలల్లో అడ్మిషన్ పొందిన 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందేలా చూడాలన్నారు. ఓటరు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలన్నారు. నియోజక వర్గ ప్రధాన కార్య స్థానాల్లో 2కె రన్‌లు నిర్వహించి యువతను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలన్నారు. నేలకొండపల్లి, ఖిల్లా తదితర చారిత్రక స్థలాల్లో స్వీప్ కార్యచరణ చేయాలన్నారు. పెట్రోల్ బంకులు, పోస్టాఫీసులు, రైల్వే స్టేషన్లు, షాపింగ్ మాల్స్, పెద్ద పెద్ద వాణిజ్య సముదాయాల్లో సి విజిల్, ఓటరు హెల్ప్ లైన్, 1950 టోల్ ఫ్రీ నెంబరు పై ప్రచార స్టాండులు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రచార సంబంధ బ్యాడ్జీలు, టూ వీలర్ స్టిక్కర్లు రూపొందించి అందజేయాలన్నారు. హైస్కూళ్లు, కళాశాలల్లో మాక్ పోల్ చేపట్టి అవగాహన కల్పించాలన్నారు. క్విజ్ తదితర కాంపిటీషన్లను నిర్వహించాలని ప్రతి ఉత్సవాల్లో ఓటు శీర్షికను చేర్చాలన్నారు. సెల్ఫీ పాయింట్స్ ఏర్పాటు చేయాలన్నారు. సి విజిల్ డౌన్‌లోడ్ చేయించాలన్నారు. ఎల్‌ఈడి వాహనాలు, మెసేజ్ బ్లాకుల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. పట్టణాల్లో వాల్ పెయింటింగ్ చేపట్టాలన్నారు. గ్రానైట్, రైస్ మిల్లర్లు, వర్కర్లు, ఎస్‌హెచ్‌జి మహిళలతో ఓటరు అవగాహన ఫోరం సమావేశాలు చేపట్టాలన్నారు. ఎన్ఎస్ఎస్ లను ప్రతి కార్యక్రమంలో భాగస్వాములు చేయాలన్నారు. వచ్చే రెండు వారాలు పూర్తిగా స్వీప్ కార్యచరణ పై దృష్టి పెట్టాలని అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందేలా ఓటు ఉన్న ప్రతి ఒక్కరు ఓటు వేసేలా చైతన్యం కల్పించాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, నగర పాలక సంస్థ కమిషనర్ ఆదర్శ్‌సురభి, శిక్షణ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజు, జిల్లా స్వీప్ నోడల్ అధికారి కె. శ్రీరాం, జెడ్పి సిఈవో వినోద్, డిపివో హరికిషన్, డిఆర్‌డివో సన్యాసయ్య, ఎస్‌డిసి ఎం. రాజేశ్వరి, ఆర్డివో గణేష్, జిల్లా పరిశ్రమల అధికారి అజయ్‌కుమార్, జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి, ఆర్‌సివోలు ప్రత్యూష, అరుణ కుమారి, సిఎంవో రాజశేఖర్, మున్సిపల్ కమిషనర్లు వేణు, షఫీయుల్లా, రవిబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 12 ఏళ్ల తర్వాత కుటుంబ సభ్యుల చెంతకు..

## మతిస్థిమితం లేని వ్యక్తిని అక్కున చేర్చుకున్న అన్నం ఫౌండేషన్



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : మతిస్థిమితం కోల్పోయి 12 ఏళ్ల క్రితం తప్పిపోయిన ఒడిశా రాష్ట్ర వాసిని అన్నం ఫౌండేషన్ నిర్వాహకులు అన్నం శ్రీనివాసరావు వారి కుటుంబ సభ్యుల చెంతకు చేర్చారు. వివరాల్లోకి వెళితే... ఎనిమిదేళ్ల క్రితం ఖమ్మం నగరంలో మతిస్థిమితం లేకుండా 40 ఏళ్ల వ్యక్తి వీధుల్లో తిరుగుతూ ప్రజలను ఇబ్బందులు పెడుతుండగా పోలీసులు అన్నం ఫౌండేషన్‌కు అప్పగించారు. అన్నం ఫౌండేషన్‌లో సదరు వ్యక్తికి సేవలు చేసి ఆకలి తీర్చి వైద్యం చేయించారు. ఆశ్రమానికి వచ్చినప్పుడు తన ఊరు, పేరు, రాష్ట్రం ఏమి చెప్పలేని స్థితిలో ఉన్న అతనికి శ్రీరాము గా నామకరణం చేసి పిలిచే వారిమని అన్నం శ్రీనివాసరావు తెలిపారు. వైద్య సేవలకు స్పందించి కోలుకున్న శ్రీరాము తన పేరు మాన్‌సింగ్ అని మాది ఒడిశా రాష్ట్రం నౌవడా జిల్లా జంక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాల్ బహాల్ గ్రామమని తండ్రి పేరు సోను అని, భార్య పేరు ఉమాభాయ్ అని తనకు ఇద్దరు కొడుకులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారని తెలిపారు. అట్టి సమాచారాన్ని అన్నం శ్రీనివాసరావు జంక్ పోలీస్ స్టేషన్ పోలీసులకు సమాచారం అందించారు. అక్కడి పోలీసులు ఆ గ్రామానికి వెళ్లి విచారించగా



కుటుంబ సభ్యులు మాన్‌సింగ్ మా వాడేనని 12 ఏళ్ల క్రితం మతిస్థిమితం కోల్పోయి ఇంట్లో నుంచి వెళ్లిపోయాడని అప్పటి నుంచి మూడు రాష్ట్రాల్లో గాలించామని అయినా ఆచూకీ లభ్యం కాలేదన్నారు. పేద కుటుంబం కావడంతో ఖమ్మం రాలేకపోవడంతో అన్నం శ్రీనివాసరావు బృందం వారి స్వగ్రామానికి వెళ్లి జంక్ సిఐ గురిందర్ కర్ణి, ఎస్ఐ అరవింద్ మేహర్ మీడియా సమక్షంలో కుటుంబ సభ్యులకు మాన్‌సింగ్‌ను అప్పగించారు. మాన్‌సింగ్ ఆశ్రమంలో చేసిన సేవలకు గాను రూ. 25వేలు, 50 కిలోల బియ్యాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. చిన్నపిల్లలప్పుడు ఇంట్లో నుంచి వెళ్లి పోయిన మాన్‌సింగ్ వారి పెళ్లిళ్ల సమయానికి తిరిగి రావడం, మాన్‌సింగ్‌కు ఆశ్రయాన్ని అందించిన అన్నం ఫౌండేషన్ నిర్వాహకులు అన్నం శ్రీనివాసరావును జంక్ పోలీసులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు.

# భక్తులకు మెరుగైన రవాణా సేవలు అందించాలి

## కరీంనగర్ జోన్ బాధ్యులు వినోద్‌కుమార్



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : సీతారాముల కళ్యాణ మహోత్సవ సందర్భంగా భద్రాచలం వచ్చే భక్తులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా మెరుగైన రవాణా సేవలు అందించాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కరీంనగర్ జోన్ బాధ్యులు సి. వినోద్ కుమార్ తెలిపారు. శనివారం భద్రాచలంలో వినోద్‌కుమార్ ఉమ్మడి ఖమ్మంజిల్లా ఆర్టీసి అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈనెల 17న భద్రాచలంలో అత్యంత వైభవంగా జరిగే శ్రీ సీతారామచంద్ర స్వాముల కళ్యాణ మహోత్సవానికి భక్తులకు ఆర్టీసి రవాణా సౌకర్యం కల్పిస్తుందని ఆయన తెలిపారు. గతేడాది అనుభవాలను దృష్టిలో ఉంచుకుని మెరుగైన సేవలను అందించాలన్నారు. మహాలక్ష్మి పథకం, భక్తులు అధిక సంఖ్యలో కళ్యాణానికి వచ్చే అవకాశం ఉన్నందున భక్తులకు ఎటువంటి రవాణా సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి దిశా నిర్దేశం చేశారు. డిపో మేనేజర్లు ఒకరికొకరు సమన్వయం చేసుకుంటూ అత్యుత్తమమైన సేవలను అందించడానికి కృషి చేయాలన్నారు. ఖమ్మం రీజినల్ మేనేజర్ సిహెచ్ వెంకన్న డిపో మేనేజర్లకు తీసుకోవాల్సిన రవాణా సౌకర్యాల గురించి దిశా నిర్దేశం చేశారు.ఈ సమావేశంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ భవాని ప్రసాద్, జివన్ పవిత్ర, డిపో మేనేజర్లు, అకౌంట్స్ ఆఫీసర్లు, పర్సనల్ ఆఫీసర్లు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉభయ గోదావరి, కృష్ణాజిల్లాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# బాధ్యతలు చేపట్టిన కల్లూరు ఎంఈఓ



ప్రజాపక్షం/కల్లూరు: కల్లూరు మండలం విద్యాశాఖ అధికారిగా కొత్తపల్లి వెంకటేశ్వర్లు శనివారం విద్యాశాఖ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. గతంలో ఉన్న ఎం ఈ ఓ సస్పెన్షన్‌కు గురికావడంతో ఇన్చార్జి ఎంఈఓ గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ కార్యాలయంలో ప్రధానోపాధ్యాయులు నివేదిత నాగేశ్వరరావు, వంగ రామారావు, ఉపాధ్యాయులు బాలాజీ, ఉపాధ్యాయులు, సిఆర్పీలు, శాలువాతో సత్కరించి బొకేతో స్వాగతం పలికారు.

# పేరువంచ పాఠశాల ఆవరణ సర్వే



ప్రజాపక్షం/కల్లూరు: కల్లూరు మండల పరిధిలోని పేరువంచ ఉన్నత పాఠశాల ఆవరణ కలెక్టర్ ఆదేశాల మేరకు సర్వే చేసి తుది జాబితా కలెక్టర్‌కు పంపించినట్లు తాసిల్దార్ పులి సాంబశివుడు తెలిపారు. ఎన్నికల మౌలిక వసతులు పరిశీలన కొరకు వచ్చిన సమయంలో పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు ఫిర్యాదు మేరకు పాఠశాలకు సరిహద్దులు నిర్ణయించి ఫెన్సింగ్ వేయాలని కలెక్టర్ సూచన మేరకు శనివారం సర్వే చేసినట్లు తాసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ అశోక్ ఆర్ ఐ అన్వర్ కార్యదర్శి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో బోదులబండ విద్యార్థి

ప్రజాపక్షం/నేలకొండపల్లి : ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని బోదులబండ కు చెందిన విద్యార్థి కలకోట రాజేష్‌కుమార్ కు చోటు దక్కింది. గ్రామానికి చెందిన కలకోట నవీన్‌కుమార్ కుమారుడు రాజేష్‌కుమార్ 7 వ తరగతి చదువుతున్నాడు. ఇటీవల హైద్రాబాద్ లో జరిగిన రుబిక్స్ క్యూబ్ పోటీలో సత్తా చాటాడు. 39.3 సెకన్ లో ఆటను సెట్ చేసి విజయం సాధించారు. దేశ స్థాయిలో ప్రతిభ చూపారు. దీంతో శనివారం ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ ను అందించారు. బుక్ తో పాటు, సర్టిఫికెట్, మెడల్ ను అందించారు. అదే విధంగా గతంలో తెలుగు బుక్ ఆఫ్ రికార్డులో చోటు సాధించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు విద్యార్థి రాజేష్‌కుమార్ ను ప్రత్యేకంగా అభినందించారు.

# చలివేంద్రం ప్రారంభం



ప్రజాపక్షం/సుజాతనగర్: రోజు రోజుకు వేసవిలో ఎండలు మండుతుండటంతో ప్రజల దాహార్తి తీర్చేందుకు సుజాతనగర్ మండలం వేపల గడ్డ గ్రామ నివాసి నడికట్టు రోసిరెడ్డి ఆధ్వర్యంలో తన తల్లిదండ్రులైన నడికట్టు బ్రహ్మారెడ్డి, రత్తమ్మ జ్ఞాపకార్ధం వేపలగడ్డ శ్రీ కోదండ రామాలయం సమీపంలో చలివేంద్రం శనివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన భవిత హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బసవరాజ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఎండలు అధికంగా ఉండడంతో వచ్చే బాటసారులు విద్యార్థిని విద్యార్థులు, మహిళా మణులు, ప్రజలు ప్రతి ఒక్కరికి ఉపయోగపడేలా చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. చలివేంద్రంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ప్రతిరోజు చల్లని మజ్జిగ మంచినీరు అందిస్తామని ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని చలివేంద్ర నిర్వాహకుడు నడికట్టు రోసిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ రెడ్డి, కోటిరెడ్డి, గోపాల్ రెడ్డి, బాలిరెడ్డి, శివాలయం చైర్మన్ అన్నపురెడ్డి శ్యాంసుందర్ రెడ్డి, రాయ వెంకటరెడ్డి, జయరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తుక్కుగూడ సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు




ప్రజాపక్షం/ తల్లాడ : హైద్రాబాద్‌లోని జనజాతర తుక్కుగూడ బహిరంగ సభకు తల్లాడ మండలంలోని అన్నారుగూడెం, గోపాలపేట గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, అన్నారుగూడెం గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ మారెళ్ల మల్లికార్జున్‌రావు ఆధ్వర్యంలో కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా బస్సుయాత్రను మారెళ్ల మల్లికార్జున్‌రావు, మాజీ ఎంపిటిసి తాళ్ల జోసేఫ్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ మండల ఇన్‌చార్జి తాళ్ల వెంకటేశ్వర్లు జెండాను ఊపి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దారా ఫ్రాన్సిస్, కొంగల లక్ష్మయ్య, గొడ్ల రవి, ప్రసాద్, కోటి, ఇసనపల్లి బాబు, కొత్తపల్లి విజయ్, రాకేష్, బొల్లెపోగు నర్సింహారావు, కొత్తపల్లివెంకటయ్య, కందుల రామకృష్ణ, రెంటపల్లి రాంబాబు, నరేష్, కొంగల యాకోబు, జనార్ధన్, తిరుపతిరావు, దావీద్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ రైతులను మోసం చేసింది..

**-వైరాలో మదన్‌లాల్ ఆధ్వర్యంలో రైతు దీక్ష**
**-దీక్షలో పాల్గొన్న ఎంపి నామ, వద్దిరాజు**





ప్రజాపక్షం/వైరా: రైతుకు అండగా అని, బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం వైరాలో మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ వైరా నియోజకవర్గ ఇంచార్జి బానోతు మదన్‌లాల్ ఆధ్వర్యంలో రింగు రోడ్డు వద్ద రైతు భరోసే దీక్ష చేపట్టారు. ఈ దీక్షలో ఖమ్మం బిఆర్ఎస్ పార్టీ ఎంపి అభ్యర్థి ఎంపి నామ నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి నామ నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ రైతుకు భరోసా కల్పిస్తూ కెసిఆర్‌కు మద్దతుగా నిలవాలన్నారు. ఎకరాకు రూ.25వేలు నష్టపరిహారం ఇవ్వాలని, వారికి మద్దతుగా ఇస్తానన్న రూ.500ల బోనస్‌ను తక్షణమే చెల్లించి రైతులను ఆదుకోవాలన్నారు. అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని, కేంద్రం రైతు వ్యతిరేక నల్లచట్టాలు తీసుకొస్తే పార్లమెంటు సాక్షిగా వాటిని పోరాడి వెనక్కి తీసుకునేలా చేశామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వలన నేడు రాష్ట్రంలో తాగు, సాగునీరు లేక ప్రజలు అల్లాడిపోతున్నారని, పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయారని, రైతులను యుద్ధప్రాతిపదికన ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి బానోతు మదన్‌లాల్ మాట్లాడుతూ రైతులకు అండగా ఎప్పుడు బిఆర్ఎస్ పార్టీ ఉంటుందని, రూ.500లోపు బోనస్ ఇచ్చేంత వరకు రైతుల తరపున పోరాటం చేస్తామని బిఆర్ఎస్ పాలనలో వ్యవసాయం ఒక పండుగలా ప్రతి ఊర్లో కనిపించిందని, ప్రస్తుతం రైతు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రైతులు ఎవరు అధైర్యపడవద్దని రైతులకు అండగా పోరాటం చేసేందుకు కెసిఆర్ నేతృత్వంలో బిఆర్ఎస్ పార్టీ ముందుంటుందని తెలిపారు. ఈ రైతు దీక్ష కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులు, బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## నేడు రక్తదాన శిబిరం

ప్రజాపక్షం/వైరా: మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నేడు ఏప్రిల్7వ తేది ఆదివారం రోజున తలసేమియా పిల్లల సహాయం కోసం స్థానిక కామిశెట్టి కళ్యాణ మండపం నందు ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహిస్తున్నామని మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మోహన్‌రావు తెలిపారు. శనివారం గుడిమెట్ల రజిత మాట్లాడుతూ తలసేమియా చిన్నారులు బ్రతికి ఉన్నంతకాలం ప్రతి 15 రోజులకు ఒకసారి రక్తం ఎక్కించుకోవాల్సి ఉంటుందని, ప్రస్తుత ఎండాకాలం సీజన్‌లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటం వలన పిల్లలు రక్తం దొరకక చాలా ఇబ్బంది పడుతున్నారని, కొంతమంది చిన్నారులు చనిపోతున్నారని, ఒకరు రక్తదానం చేయడం వలన తలసేమియా, చిన్నారులకు 20 రోజుల జీవితాన్ని ప్రసాదించిన వారు అవుతారని, మనం చేసే రక్తదానం చిన్న పిల్లల ప్రాణాలను కాపాడుతుందని అన్నారు. ప్రతిఒక్కరూ మానవతా హృదయంతో స్పందించి రక్తదానం చేసి చిన్నారుల జీవితాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. వివరాలకు సెల్ నెంబర్ 8309633034 సంప్రదించాలని కోరారు.

## ఏఐటీయూసీ ఫలితమే వేతనాలు

ప్రజాపక్షం/నేలకొండపల్లి : నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ లో పని చేస్తున్న వర్కర్స్ కు ఏఐటీయుసీ పోరాట ఫలితంగానే వేతనాలు విడుదలైనట్లు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు తెలిపారు. గత ఆరు నెలల నుంచి వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్న వర్కర్స్ సంఘం దృష్టికి తీసుకరాగా...సమ్మె చేయటానికి కూడ వెనకడుగు వేయకుండా నోటీసు ఇచ్చినట్లు తెలిపారు. జీతాల ను వెంటనే విడుదల చేసినట్లు పేర్కొన్నారు. సహకరించిన రాష్ట్ర మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శి లు నరసింహా,యూసఫ్ లకు ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుండెపొంగు మల్లేష్, వెంకటరమణ, వీరాలాల్, వెంకటలక్ష్మి , యశోధ, వెంకన్న, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## తుక్కుగూడకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ : పాలేరు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో రంగారెడ్డి జిల్లా,మహేశ్వరం మండలం తుక్కుగూడాకు శనివారం తరలివెళ్లారు. తొలుత ర్యాలీని తల్లంపాడు వద్ద మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేతుల మీదుగా జాతీయ మేనిఫెస్టో విడుదల కానుందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో దేశ వ్యాప్తంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అంబోతున్నాయని అన్నారు. తుక్కుగూడ సభానంతరం కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అంతా జాగ్రత్తగా వెళ్లి..క్షేమంగా స్వస్థలాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాలలో నేలకొండపల్లి, ఖమ్మం రూరల్ , కూసుమంచి, తిరుమలాయపాలెం మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, శీనన్న అభిమానులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**-రైతుల పట్ల ఆలసత్వం వహిస్తే ఉద్యమాలు తప్పవు**
**- జెడ్పి చైర్మన్ లింగాల కమల్‌రాజు**



ప్రజాపక్షం/ మధిర : తెలంగాణలో రైతు సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, రైతుల పట్ల ఆలసత్వం వహిస్తే ఉద్యమాలు తప్పవని జెడ్పి చైర్మన్ లింగాల కమల్‌రాజు అన్నారు. రాష్ట్ర వ్యాప్త బిఆర్ఎస్ రైతు గోస నిరసన కార్యక్రమంలో భాగంగా ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కమల్‌రాజు ఆధ్వర్యంలో స్థానిక పాత రూరల్ పోలీస్‌స్టేషన్ ఎదుట శనివారం నిరసన దీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కేసిఆర్ ప్రభుత్వ హయాంలో రైతులు ఆనందంగా సుభిక్షంగా ఉన్నారని, రైతు బంధు, రైతు బీమా, రుణమాఫీలాంటి మరెన్నో కార్యక్రమాలను సకాలంలో రైతులకు అందచేయటం జరిగిందన్నారు. రైతులకు అమలుకాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మూడు నెలలు గడుస్తున్నా రైతులకు సాగునీరు ఇవ్వలేదని, ఇలాంటి చేతగాని ప్రభుత్వాన్ని గెలిపించినందుకు ప్రజలు కుమిలిపోతున్నారన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, రైతు బంధు ఇవ్వాలని , రైతు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పల్లపోతు వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి అరిగె శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, బోనకల్ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జునరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, కోరారి రాఘవ, అప్పారావు, పెద్ద బుచ్చయ్య, ప్రసాద్, తోక వెంకయ్య, వీరబాబు, బత్తుల శ్రీను, వేమువల్లి శ్రీను, గుగులోతు కృష్ణ జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ కార్మికుల బకాయిలు చెల్లించాలి




ప్రజాపక్షం/సత్తుపల్లి: మూడు నెలలుగా గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించడం లేదని ఐఎఫ్టియు జిల్లా నాయకుడు అమర్లపూడి శరత్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీలలో వేలాది మంది కార్మికులు వివిధ రకాల విధులు నిర్వహిస్తూ గ్రామానికి సేవ చేస్తున్నారన్నారు. అలాంటి కార్మికులకు వేతనాలు ఇవ్వటంలేదన్నారు. పెండింగ్ వేతనాలు విడుదల చేయాలన్నారు. శనివారం సత్తుపల్లి మండలం కాకర్లపల్లి, రుద్రాక్షపల్లి, గ్రామ పంచాయతీలలో కార్మికులను కలిసివారి సమస్యలు తెలుసుకోవడం జరిగిందన్నారు. గ్రామాలకు సేవ చేస్తున్న అలాంటి శ్రమజీవులకు ప్రతి నెల జీతాలు ఇవ్వాలనే లక్ష్యం రాష్ట్ర ప్రభుత్వానికి లేకపోవటం దారుణం అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద పంచాయతీలలో రెండు నెలల నుంచి ఐదు నెలలు చిన్న గ్రామపంచాయతీలో ఏడు నుంచి ఎనిమిది నెలల జీతాలు రాని దుస్థితి రాష్ట్రంలో నెలకొన్నదన్నారు. నెలలు నెలలు గా జీతాలు రాకుంటే గ్రామపంచాయతీ కార్మికుల కుటుంబం ఎలా గడుస్తాయన్నారు. వాళ్ళు ఏం తిని బ్రతుకుతారనే ఆలోచన ప్రభుత్వానికి ఉండాలన్నారు. పనిచేయడం కోసం కార్మికులకు శక్తి కావాలంటే ఆహారం కావాలి కదా అని ప్రశ్నించారు.అన్ని గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులను, పై అధికారులు అడిగిన డబ్బులు లేవని, కొత్తగా స్పెషలాఫీసర్లు వచ్చారు సంతకాలు కాలేదని అంటున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల జీతాల కోసం నిధులు విడుదల చేయకపోతే ఎలా అని ప్రశ్నించారు. నెల నెలా జీతాలు వచ్చే విధంగా గ్రామపంచాయతీలకు ప్రత్యేక నిధి బడ్జెట్ కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి నెల ఉద్యోగస్తులతో పాటు గ్రామ పంచాయతీ కార్మికులకు కూడా జీతాలు వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు నాయకులు బొజ్జ వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్మికులు వెంకటేశ్వరావు, రవి, లక్ష్మి, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ప్రజాపక్షం/ మధిర : భారతీయ జనతా పార్టీ (బిజెపి) 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మధిర పట్టణంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి కార్యకర్తలు తమ ఇళ్లపై పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి రెండు పార్లమెంట్ స్థానాలతో మొదలైన బిజెపి ప్రస్థానం ఈరోజు 303స్థానాలకు చేరుకుందని, త్వరలో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో 400 స్థానాల్లో విజయం సాధించి కేంద్రంలో మూడోసారి బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేయటం ఖాయమని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఖమ్మం ఎంపి సీటును బిజెపి విజయం సాధించే విధంగా బిజెపి నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి మోదీకి కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి సిలువేరు సాంబశివరావు, జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు పాపట్ల రమేష్, యువ మోర్చా జిల్లా కార్యదర్శి కాశిని నాగభూషణం, మర్సకట్ల స్వర్ణాకర్, పగడాల నాగేంద్రబాబు, బియ్యవరపు రామకృష్ణ, గరిడేపల్లి వేణు, కుక్కల రాము తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డుకు శంకుస్థాపన



ప్రజాపక్షం/కారేపల్లి: మాదారం గ్రామ పంచాయతీ ఎంపిటిసి అయినటువంటి బాగం నాగేశ్వరరావు, రూప, వైరా నియోజకవర్గ శాసనసభ్యులు అయిన రాందాస్‌నాయక్‌ను కలిసి సిసి రోడ్ల విషయం చర్చించి ఈజీఎస్ ఫండ్స్‌లో నుంచి రూ.5లక్షల వ్యయంతో మాదారంలోని కొత్త కాలనీకి సిసి రోడ్డును మంజూరు చేసుకోవడం జరిగింది. అందులో భాగంగా శనివారం కొత్తకాలనీలో పాలబోయిన అంజయ్య ఇంటి దగ్గర నుండి కుమ్మరి కుంట్ల వెంకటేశ్వర్ల ఇంటి వరకు వేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గుర్రంకిట్ల, చాగంటి అభిలాలష్, పాలబోయిన నర్సింహారావు, కల్లే రామారావు, చీమల శ్రీను, ఎల్లబోయిన గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ వేడుకలు



ప్రజాపక్షం/ములకలపల్లి: ములకలపల్లి మండల నందు భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం ములకలపల్లి నాయకులు, కార్యకర్తలు, బూత్ అధ్యక్షులు తమ ఇంటి వద్దనే భారతీయ జనతా పార్టీ జెండాను ఎగురవేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్లమెంట్ కో కన్వీనర్ జల్లారపు శ్రీనివాస్ పాల్గొని కార్యకర్తలు అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం భారతీయ జనతా పార్టీ 44 సంవత్సరాలుగా పని చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో మూడు నియోజకవర్గాల ఫుల్ టైమర్ ప్రభాకర్, మండల అధ్యక్షులు అనుముల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పెండ్యాల వెంకట అప్పారావు, ప్రధాన కార్యదర్శి శనగపాటి సీతారాములు, ఎస్సీ మోర్చా అధ్యక్షులు, గుడ్ల రాజు, ఓబీసీ అధ్యక్షులు పొన్నూరు భానుతేజ తదితరులు పాల్గొన్నారు.

# హత్యాయత్నం మిస్టరీ వీడేదెన్నడో..?



## విచారణలో తీవ్ర జాప్యం

**ప్రజాపక్షం/ కొణిజర్ల :** ఖమ్మంజిల్లాలో సంచలనం సృష్టించిన కాంగ్రెస్ నాయకుడు సూరంపల్లి రామారావు పై హత్యాయత్నం కేసు మిస్టరీ వీడడం లేదు. ఫిబ్రవరి 28న రాత్రి మండల కేంద్రమైన కొణిజర్లలో రామారావు పై కొందరు వ్యక్తులు కత్తులతో దాడి చేశారు. ఆయన ఒక వివాహ వేడుకకు హాజరై ఇంటికి వచ్చిన సందర్భంలో ఆయన పై ఆయన ఇంట్లోనే దాడి జరిగింది. ఆయన ప్రాణాపాయ స్థితికి గురై హైదరాబాద్‌లో దాదాపు నెల రోజుల చికిత్స తర్వాత క్రమంగా కోలుకుంటున్నారు. కానీ రామారావుపై హత్యాయత్నానికి ఎవరు పాల్పడ్డారన్నది తెలియ రాలేదు. రామారావు ఇంట్లో ఉన్న సిసి కెమెరాల ఆధారంగా పోలీసులు ఎంత ప్రయత్నించినప్పటికీ సిసి కెమెరాలో ఉన్న యువకులు ఈ ప్రాంతం వారు కాదన్న ఆలోచనకు పోలీసులు వచ్చారు. స్థానికులను నలుగురైదుగురిని పోలీస్ స్టేషన్లకు తరలించి ప్రాథమిక విచారణ చేశారు. రాజకీయ కోణంలో హత్యాయత్నం జరిగిందా అన్న కోణంలోను పోలీసులు విచారణ చేశారు. రెండు రోజుల క్రితం కూడా ఓ పోలీస్ ఉన్నతాధికారి సూరంపల్లి రామారావు హత్యయత్నానికి సంబంధించి గ్రామంలో విచారణ నిర్వహించారు. దాదా పు 40 రోజులు గడుస్తున్నా రాజకీయ నాయకునిపై జరిగిన ఈ హత్యాయత్నంలో దోషులను కనుగోన లేకపోవడం ఏమిటన్న ప్రశ్న వినపడుతుంది. అసలు రామారావు పై దాడి చేసింది ఎవరు, దాని వెనక ఎవరైనా ఉన్నారా, వ్యక్తి గతమా లేక రాజకీయ కారణమా అన్నది తేలియాల్సి ఉంది. రామారావు తొలుత భూ వివాదంలో తనపై దాడి జరిగిందని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు సమాచారం. కానీ పోలీసులు మాత్రం భూ వివాదానికి సంబంధించిన వారు ఈ హత్యయత్నంలో పాల్గొన్నారా లేదా అన్న కోణంలో దర్యాప్తు చేసినప్పటికీ ఎటువంటి ఆధారాలు లభ్యం కాలేదు. ఇదిలా ఉండగా గ్రామానికి చెందిన ఐదుగురు వ్యక్తులు తనపై దాడి చేయించారని సూరంపల్లి రామారావు రెండు రోజుల క్రితం పోలీసులకు తెలిపినట్లు సమాచారం. జిల్లాలో సంచలనం సృష్టించిన ఈ ఘటనకు సంబంధించి దోషులను గుర్తించడంలో జాప్యంపై పలు రకాల ఆరోపణలు వినవస్తున్నాయి.

# భక్తులకు ఇబ్బంది కలగనీయొద్దు



## జిల్లా కలెక్టర్ డా.ప్రియాంక ఆలా

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** ఈనెల 17న జరిగే శ్రీరామ నవమి, 18న నిర్వహించే మహాపట్టాభిషేకానికి నలుమూలల నుండి తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ డా.ప్రియాంక ఆలా అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసి సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళికి అనుగుణంగా అన్ని ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలన్నారు. కళ్యాణ మండపాన్ని 26 సెక్టార్లుగా విభజించి ప్రతీ సెక్టార్‌లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నందున అందుకు తగిన ఏర్పాటు చేయాలని, ప్రతీ సెక్టార్‌లో కూలర్లు సిద్ధం చేయాలన్నారు. భక్తులు వసతి కోసం ఇబ్బందులు పడకుండా ఆన్‌లైన్ సదుపాయం కల్పించినట్లు చెప్పారు. ఆన్‌లైన్ ద్వారా టిక్కెట్ల విక్రయాలు సాగుతున్నాయని, ఇప్పటి వరకు 1330 టిక్కెట్ల విక్రయాలు జరిగాయన్నారు. విధులు నిర్వహించే సిబ్బంది ప్రత్యేక కార్డులు ఇస్తామని, ప్రతీ సెక్టార్‌కు పారిశుధ్య సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. పారిశుధ్యం కోసం పట్టణాన్ని 25 జోన్లుగా విభజించి సర్వాంగ సుంధరంగా తీర్చిదిద్దాలన్నారు. మంచినీటి సమస్యను పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని, గోదావరిలో గజీతగాళ్లు, రెస్క్యూ టీంను ఏర్పాటు చేశామని, వాహనాల పార్కింగ్ కోసం ఐదు ప్రాంతాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. భక్తుల రద్దీకి అనుగుణంగా మూడంచల భద్రత ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గోదావరి వంతెనపై వాహనాలు అగిపోతే తక్షణమే తొలగించేందుకు క్రైన్లను సిద్ధంగా ఉంచుకోవాలని, వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలని, మందులు, బెడ్లు సిద్ధంగా ఉంచాలని, తలంబ్రాలు, ప్రసాదాల విషయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అనంతరం టిఎస్ ఆర్టిసి రూపొందించిన భద్రాచల శ్రీ సీతా రామ చంద్రస్వామి కళ్యాణ తలంబ్రాల గోడపత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఐటిడిఏ పిఓ ప్రతీక్ జైన్, ఏఎస్‌పి పారితోష్ పంకజ్, ఏఎస్‌పి పారితోష్ పంకజ్, ఆర్‌డిఓ విద్యాచందన, దేవస్థానం ఇఓ ఎల్ రమాదేవి, డిఆర్‌ఓ రవీంద్రనాథ్, ఆర్డిఓలు మధు, దామోదర్‌రావు, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈపీ ఆపరేటర్స్ సి గ్రేడ్ వేకెన్సీల పదోన్నతుల భర్తీకి చర్యలు చేపట్టాలి



**ప్రజాపక్షం/సత్తుపల్లి రూరల్:** కొత్తగూడెం రీజియన్ స్థాయిలో కొత్తగూడెం సత్తుపల్లి ఇల్లందు ఓసీ గనులలో పనిచేస్తున్న ఈ పి ఆపరేటర్ల పదోన్నతులు ఖాళీలు భర్తీ చేయాలని, అదే విధంగా మార్చి 4, 5 తేదీలలో మణుగూరులో నిర్వహించిన బి గ్రేడ్ టెస్ట్ క్వాలిఫై అయినా ఆపరేటర్లలో కొంతమంది సీనియర్లు కూడా ఉన్నారని వారికి బ్యాడ్ డేట్ ఇచ్చి న్యాయం చేయాలని కోరారు, కోరుతూ శనివారం సాయంత్రం ఈ పి ఆపరేటర్ల ఆధ్వర్యంలో ఏరియా జిఎం దుర్గం రామచందర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆపరేటర్లు మాట్లాడుతూ కొత్తగూడెం రీజియన్ స్థాయిలో మ్ణుణుగూరు, కొత్తగూడెం, ఇల్లందు, సత్తుపల్లి ఓసి గనులలో పనిచేస్తున్న డి గ్రేడ్ ఆపరేటర్లకు గ్రేడ్ టెస్టులు నిర్వహించి ఎక్స్ కావేషన్ క్యాటగిరి సి గ్రేడ్ పదోన్నతి క్ల్పించే బాధ్యత మణుగూరు ఏరియా యాజమాన్యానిదనీ ఇప్పటికే బి మరియు ఏ గ్రేడ్ ప్రమోషన్ టెస్ట్ లు నిర్వహిండం ప్రమోషన్ ఇవ్వటానికి చర్యలు ప్రారంభం అయ్యాయి కనుక సి గ్రేడ్ వేకెన్సీల ఖాళీలకు సంబంధించి స్పష్టత వచ్చిందని, సింగరేణి బొగ్గు మరియు ఓబి ఉత్పత్తి ఉత్పాదకతలలో ప్రధాన పాత్ర పోషించే ఈ పీ ఆపరేటర్స్ ప్రమోషన్ పాలసీ సమయానికి అమలు చేయాలని కొత్తగూడెం రీజియన్ స్థాయిలో "192023 మరియు 132024" నాటికి రెండేళ్ల సర్వీస్ పూర్తి చేసి డి గ్రేడ్ ఆపరేటర్లకు పదోన్నతులు కల్పించేందుకు సత్వరమే తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నామన్నారు. అదేవిధంగా ఏ గ్రేట్ మరియు బి గ్రేడ్ ప్రమోషన్ లెటర్లు త్వరగా అందజేయాలని కోరారు. జి ఎం సానుకూలంగా స్పందించిన పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆపరేటర్లు యస్‌డి. నాసర్ పాషా, కార్మిక నాయకులు మేకల ఈశ్వర్, ఆపరేటర్లు నన్నే వేణి నరేష్, కోడిపుంజుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాల తరలింపుపై పునరాలోచన చేయాలి




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలో ఉన్న మెడికల్ కళాశాలను రఘునాథపాలెం తరలించాలనే ఆలోచన పై ప్రభుత్వం పునరాలోచన చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి కార్యదర్శి ఇటికాల రామకృష్ణ తెలిపారు. శనివారం ఖమ్మం గిరి ప్రసాద్ భవన్‌లో ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ తర్వాత విద్య, వైద్య రంగం హబ్‌గా ఖమ్మం అవతరిస్తుందని ఆయన తెలిపారు.ఈ తరుణంలో ఖమ్మం నగరంలో ఉన్న వైద్య కళాశాలను రఘునాథపాలెం తరలించాలని ప్రభుత్వం చూస్తుందన్నారు. జిల్లా కేంద్ర ప్రధాన ఆసుపత్రికి అనుసంధానంగా పాత కలెక్టరేట్, ఆర్అండ్‌బి కార్యాలయాల్లో మెడికల్ కళాశాల తరగతులు ప్రారంభించారన్నారు. వైద్య కళాశాలను రఘునాథపాలెం బైపాస్ రోడ్డుకు మార్చడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం మెడికల్ కళాశాల తరలింపుపై పునరాలోచన చేయాలని ప్రస్తుతం ఉన్న ప్రాంతంలోనే నూతన భవనాలు నిర్మించాలన్నారు. వైద్య కళాశాల తరలింపుపై సోమవారం ఐఎంఏ హాల్‌లో మధ్యాహ్నం మూడు గంటలకు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు చందులాల్, శివ, రాకేష్, ప్రతాప్ రాజు, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును వినియోగించుకోండి




**ప్రజాపక్షం/బూర్గంపాడు:** ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఎంపిడివో, మోరంపల్లి బంజర్ గ్రామ పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ జమలారెడ్డి అన్నారు. శనివారం మోరంపల్లిబంజర బస్టాండ్ సెంటర్ ప్రాంతంలో, బూర్గంపాడు గ్రామ పంచాయితీ పరిధిలోని ప్రధాన కూడలి నందు ఓటు ప్రాముఖ్యత కొరకు సెల్ఫీ పాయింట్‌లను ఏర్పాటు చేశారు. ఈ సెల్ఫీ పాయింట్‌లు మే 13 వరకు ఉంటాయని తెలిపారు. ఎవరైనా ఈ సెల్ఫీ పాయింట్ వద్దకు వచ్చి సెల్ఫీ దిగి పలు సోషల్ మీడియాలో కూడా ఓటు హక్కు ప్రాముఖ్యత గురించి వివరించవచ్చునని పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు సెల్ఫీ పాయింట్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో బూర్గంపాడు గ్రామ పంచాయితీ ఈవో సమ్మయ్య, మోరంపల్లిబంజర గ్రామ పంచాయితీ కార్యదర్శి భవాని, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# డిగ్రీ ఫలితాల్లో ఆర్‌జెసి ప్రభంజనం



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** కాకతీయ యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ 1, 3, 5వ సెమిస్టర్ ఫలితాల్లో ఖమ్మం ఆర్‌జెసి కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. వీరిలో బియస్సిలో ఎస్‌కె సల్మా 8.13, ఎండి ఆయేషా 8.05, ఎన్. సాత్విక 8.03, బి. విజయలక్ష్మి 8.01, బి.శ్రీలక్ష్మి 8.0, వి. హారిక 8.74, ఎన్. భవాని 8.24, ఎస్‌కె ఖాజాబి 8.20, జి. శైలజ 8.01 మార్కులు సాధించారన్నారు. అదేవిధంగా బికాంలో జి. గోపిక 8.52, జి. సమీరా 8.18, ఎస్. రుస్తం కె అలీ 8.12, డి. వర్షిణి 8.04, కె. ప్రవల్లిక 8.03, జి. కుమార్ 8.03, కె. మానస 8.02 సాధించారని తెలిపారు. బిఏలో ఎస్‌కె ఇస్తీజం 7.70, ఎస్‌కె జాస్మిన్ 7.65, ఎస్‌డి సమీన్ 7.50, ఎల్ శ్రావణి 7.18, వి. ఐశ్వర్య 7.18 పాయింట్లు సాధించారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు గతంలో పలువురు వివిధ రంగాల్లో స్థిరపడ్డారని తెలిపారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు ధీటుగా క్యాంపస్ ప్లేస్‌మెంట్లలో విజయం సాధించి ఉద్యోగాలు సాధించడం ఎంతో గర్వకారణమన్నారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేసిన అధ్యాపకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో తమ విద్యార్థులు అనేక ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎ. లింగయ్య తదితరులు పాల్గొన్నారు.